GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 30-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ముక్తిదాయకమైన ముక్కోటి ఏకాదశి

- ఉత్తర ద్వార గమనే, దుర్లభం మోక్షదాయకం
- దీప కాంతులతో ప్రత్యేక శోభా సంతరించుకున్న ఆలయాలు
- పురాతన శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు



5లో



# మండలంలో జోరందుకున్న అక్రమ నిర్మాణాలు...

8లో

- వెంచర్ ల పేరిట భారీ కట్టడాలు..
- గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండానే నిర్మాణాలా..!!
- అనుమతులు ఉన్నాయని యజమాని... ఇవ్వలేదంటూ పంచాయతీ సెక్రటరీ
- పంచాయతీ సెక్రటరీ నోటీసులు ఇచ్చినా పట్టింపు కరువు..
- స్థానిక నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణ దశ పూర్తి..
- తిరుగండ్లపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 76లో నిర్మాణం..
- అనుమతులు రానున్నాయని యజమాని.. రోజులు దాటవేస్తూ ఇప్పటికే నిర్మాణం పూర్తి..

# యూరియా కొరత లేదు..




- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- యూరియా సరఫరా, విక్రయాలపై సమీక్ష సమావేశం
- జిల్లాలో 2967 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది : కలెక్టర్ రాహుల్ శర్మ
- ప్రతి స్టాక్ పాయింట్ నిల్వలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలి : కలెక్టర్ రాహుల్ శర్మ

2లో

# కాంగ్రెస్ వచ్చాక ఏ ఒక్క మంచి జరగలే

- పంచాయతీ స్ఫూర్తితో పరిషత్ ఎన్నికలకు ఐక్యంగా ముందుకు పోదాం
- కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓట్లు వేయాలి..?
- నవాబ్ పేటలో గెలిచిన,ఓడిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మానం..
- బీఆర్ఎస్ పార్టీ గెలిచిన ఓడిన వారందరికీ అండగా ఉంటుంది.
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..

8లో

# మండలంలో జోరందుకున్న అక్రమ నిర్మాణాలు..

**మల్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలో అక్రమ నిర్మాణాల జోరు రోజు రోజుకు పెరుగుతుంది.. ఆర్థిక బలం ఉంటే చాలు నన్నేమి చెయ్యలేరంటూ, కొంతమంది బడాలు గ్రామీణ ప్రాంతాలలో భూములను, కొనుగోలు చేస్తూ అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వాన్ని మోసం చెయ్యడమే కాకుండా, పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారు. తమవెంట స్థానిక నాయకుడి అండ ఉందంటూ, వారి ఇష్టానికి హద్దులే లేకుండా పోయాయి. తక్కువ ధరలకు రైతుల నుండి భూములు కొనుగోలు చెయ్యడం, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేస్తూ, ఫ్లాట్లు, ఇతర భారీ పరిశ్రమలని పెడుతూ, కోట్లకు పడగలు ఎత్తుతున్నారు. ఏదేమైనా ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండానే, కట్టడాలు పూర్తి చెయ్యడంపై సర్వత్రా విమర్శలు వినపడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, వారి నిఘా కరువవ్వడం కారణంగానే అక్రమ నిర్మాణాలు రాజ్యమేలుతున్నాయంటున్నా రు ప్రజలు. మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని, 76 సర్వే నెంబర్ లో నిర్మాణం పనులు జరుగుతు న్నాయి. చుట్టూ ప్రహరీ కోసం అన్నట్లు, పైభాగంలో గెస్ట్ హౌస్ నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుంది. ఇట్టి విషయంపై పంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా, గ్రామ పంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, నిర్మాణం ఆపాలని నోటీసులు కూడా



ఇచ్చామని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. కానీ ఇవేమి సదరు యజమాని పట్టించుకోలేదని తెలుస్తుంది. సదరు యజమాని అనుమతులకు అప్లై చేసామని, త్వరలో వస్తాయని చెప్పు కొస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేస్తున్నారు.. అసలు ఆ నిర్మాణం ఎందుకోసమో అర్థం కాని పరిస్థితి.. స్థానిక నాయకుడి అండదండలతో ఈ అక్రమ నిర్మాణం జరుగుతుందని, అధికారులు తమరిని ఏమీ చెయ్యలేరనే ధీమాతో, గదుల నిర్మాణం పూర్తి అయ్యిందంటున్నారు స్థానిక నాయకులు..!? మండల అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పూర్తి క్రైమ్ మిర్రర్ కథనంతో మరో సంచిక ద్వారా మీ ముందుకు..

# టీయూడబ్ల్యూజే హెచ్ -143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా కోలా వెంకటేశ్వర్లుప్రధాన కార్యదర్శిగా కొలిపాక వెంకట్...







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ , టీజేఎఫ్ (హెచ్ -143) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శు లుగా కోలా వెంకటేశ్వర్లు (మేడ్చల్ జిల్లా సాక్షి రిపోర్టర్), కొలిపాక వెంకట్ (కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నమస్తే తెలంగాణ ఇన్చార్జి) లు ఎంపిక అయ్యారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్ అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ అధ్యక్ష, కార్యదర్శులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు, వెంకట్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అల్లం నారాయణ, ఆస్కానీ మారుతి సాగర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టులను విడగొట్టేందుకు ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో 252 కు వ్యతిరేకంగా జర్నలిస్టులందరినీ ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామన్నారు. అదే సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందేలా చూస్తామన్నారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# యూరియా కొరత లేదు..

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి :** జిల్లాలో యూరియా కొరత లేదని, సమృద్ధిగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యూరియా సరఫరా, విక్రయాలు తదితర అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు మండల ప్రత్యేక అధికారులు, టాస్క్ ఫోర్స్ టీములు, డివిజన్ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి స్టాక్ పాయింట్ వద్ద ప్రారంభ, ముగింపు నిల్వలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి విక్రయ కేంద్రం వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో సహకార శాఖ ద్వారా 10 కేంద్రాలున్నాయని, అదనంగా 22 విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ఏఆర్ఎస్కే ద్వారా 18, డీసీఎంఎస్ ద్వారా 27, హాకా ద్వారా 12, రిటైలర్ల ద్వారా 327 కేంద్రాలలో యూరియా విక్రయాలు జరుగుతున్నాయని వివరించారు. జిల్లాలో 2967 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లాలో వరి, మొక్కజొన్న కలిపి మొత్తం 10 రకాల పంటలు 1,26,805 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. యూరియా పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదేని సహాయతకు వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307 కంట్రోల్ రూము నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ శాఖ ఏడీఏ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ బకాయి సమస్యపై కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన జగద్గిరిగుట్ట రాజీ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లో నీటి సరఫరాకు వాడుతున్న మోటార్ల బిల్లు బకాయి ఉన్నందున విద్యుత్ అధికారులు మోటర్ కనెక్షన్ కట్ చేస్తామని కాలనీ వాసులకి తెలిపారు. ఈ విషయం కాలనీవాసులు అందరూ కలిసి సోమవారం షాపూర్ నగర్ లోని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి విషయాన్నిన వివరించారు. గతంలో ఉన్న కమిటీ ప్రతి ఇంటి నుండి వసూలు చేసిన పైసలు విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి కట్టలేదని అందుచేత కరెంట్ బిల్లు బకాయి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దీనిపై విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి గౌడ్, వంగ పరశురాములు, వైకుంఠం, సంధ్య, మాధవి రెడ్డి, ఎంఓ రంజాన్, అనూష, అనిత, మమత, జిలాని, ఇస్మాయిల్, జహీర్, రాజేశం, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు స్వాగతం పలికిన పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా సోమవారము శాసనసభకు హాజరైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పూల బొకేను అందించి, ఆత్మీయంగా స్వాగతం పలికారు.



# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- రూ.40 లక్షల వ్యయంతో నాలుగు పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభం
- మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి
- ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా
- ట్రాక్టర్లను ప్రారంభించిన TGIIC చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 29:** సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణకు గాను రూ.40 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నాలుగు పారిశుధ్య ట్రాక్టర్లు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో TGIIC చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి పని మరింత సులభంగా, వేగంగా సాగేందుకు ఆధునిక వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ వాహనాల ద్వారా చెత్త సేకరణ, తరలింపు పనులు మరింత సమర్థవంతంగా జరుగుతాయన్నారు. అదేవిధంగా, సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 400 పైచిలుకు మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ, ఆ బీమా పాలసీలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను TGIIC చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సంబంధిత సిబ్బందికి పంపిణీ చేశారు. పారిశుధ్య సిబ్బంది తమ విధులను నిర్వర్తించే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదవశాత్తు తాత్కాలిక వైకల్యం, శాశ్వత వైకల్యం కలిగిన లేదా మరణించిన సందర్భాల్లో ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా బాధితుడు లేదా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ ప్రమాద బీమా సౌకర్యం ద్వారా సిబ్బందికి భద్రతాభావం పెరుగుతుందని, వారి కుటుంబాలకు కూడా భరోసా కలుగుతుందని నిర్మలా జయప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం, భద్రత పట్ల ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన దిలీప్ తాళ్లూరి



### ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ తరపున పోటీ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 29:** ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ (ఎఫ్.ఎల్.పి) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దిలీప్ తాళ్లూరి సోమవారం హైకోర్టు ప్రాంగణంలోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయంలో తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు సంఘీభావం తెలుపుతూ తమ మద్దతును ప్రకటించారు.నామినేషన్ దాఖలు అనంతరం జరిగిన సమావేశంలో దిలీప్ తాళ్లూరి మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమం, వృత్తి భద్రత, గౌరవ పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సిఆర్ పీసీ సెక్షన్ 41ఏ, బి ఎన్ ఎన్ ఎస్ సెక్షన్ 35(3) వంటి కీలక అంశాలపై అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థాయిలో తాను చేసిన కృషిని గుర్తు చేస్తూ, న్యాయవాదులు అనవసర వేధింపులకు గురికాకుండా చట్టపరమైన బలమైన రక్షణ అవసరమని అన్నారు. అదేవిధంగా న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య బీమా, సామాజిక భద్రతా పథకాలు, కుటుంబాలకు భరోసా కల్పించే సంక్షేమ చర్యలు అమలుకావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, వాటిని అరికట్టేందుకు కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావడానికి తాను నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.బార్ కౌన్సిల్ వేదికగా న్యాయవాదుల సమస్యలపై బలమైన స్వరం వినిపిస్తూ, పారదర్శకతతో కూడిన కార్యాచరణ చేపడతానని దిలీప్ తాళ్లూరి తెలిపారు. న్యాయవాదుల ఐక్యతతోనే హక్కుల పరిరక్షణ సాధ్యమని పేర్కొంటూ, బార్ కౌన్సిల్‌ను మరింత క్రియాశీలకమైన, స్పందనాత్మక సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాటి దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో లారీల ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలను పరిష్కరించాలని కోరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని గతంలో ఆరు సంవత్సరాలు దాటిన లారీల రెన్యువల్ 1000 ఉండేదని దాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పెంచుకుంటూ నేడు లారీల ఫిట్ నెస్ ల ఛార్జీ 30వేలు చేసిందని ఇది సామాన్య లారీ ఓనర్ లకు భారంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించుకొని లారీల ఫిట్నెస్ చార్జీల విషయంలో వెసులుబాటు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పోలగోని వెంకన్న, ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి గణేష్, కోశాధికారి జంగయ్య, జాయింట్ సెక్రెటరీ మందడి భగవాన్ రెడ్డి, ఎండి అన్వర్, కార్యనిర్వాక కార్యదర్శి రావుల చినమల్లారెడ్డి, లారీల ఓనర్లు ఎస్.కె అక్రమ్, మల్లారెడ్డి, మల్లేష్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 29:** పటాన్‌చెరు పట్టణ పరిధిలోని టాటా మోటార్స్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు పడి ఉండటం చూసిన స్థానికులు 108 సాయంతో ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మరణించిన ఆ వృద్ధుడికి కుటుంబ సభ్యులు ఎవరూ లేని పరిస్థితిలో అంత్యక్రియల నిర్వహణకు ఎండిఆర్ ఫౌండేషన్ ను సంప్రదించారు. సమాజసేవలో ఎప్పుడూ ముందుండే ఎండిఆర్ ఫౌండేషన్ ఎంతో మంది అనాథులకు కుటుంబంగా నిలుస్తూ.. ఈ వృద్ధుడిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి, ఎండిఆర్ ఫౌండేషన్ గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది.





## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలం సలార్పూర్ గ్రామానికి చెందిన ఉదరి శ్రీను యాదవ్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఉదరి శీను యాదవ్ కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం శీను యాదవ్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. సలార్పూర్ సర్పంచ్ ప్రియా రమేష్ రూ.3వేలు ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు ఉప సర్పంచ్ మహేశ్వరి కుమార్ వార్డు సభ్యులు జైపాల్ మల్లేష్ రాజేశ్వరి రమేష్ జిజాలి రాములు నాయకులు బాబా పాండు రాజేందర్ నరేష్ దాస్య రవికుమార్ దశరథ్ జంగయ్య శ్రీధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో బ్రాహ్మణ సంఘ భవనాన్ని నిర్మించండి...

### బ్రాహ్మణ సంఘం సమావేశంలో అధ్యక్షుడు కురుమేటి రవి ప్రసాద్...

**దేవరకొండ టౌన్ డిసెంబర్ 29 క్రైమ్ మిర్రర్ :** ప్రతినిధి...దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ సమావేశం స్థానిక కోదండ రామాలయం నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి మాట్లాడుతూ త్వరితగతిన సంఘ భవనాన్ని నిర్మించి మా కోరిక నెరవేర్చాలని కోరారు కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ... బ్రాహ్మణ బంధువులకు చిన్నచిన్న కార్యక్రమాలు చేయించుకోవడానికి ఎక్కడ స్థలం లేనందున భవన నిర్మాణం గనక జరిగినట్లయితే అందులో కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉంది కనుక త్వరితగతిన భవనం నిర్మించాలని కోరారు సంఘం కన్వీనర్ కుర్మేటి వంశీ కృష్ణ శర్మ మాట్లాడుతూ... తప్పనిసరిగా శాసనసభ్యుల ద్వారా భవన నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ కార్య నిర్వాహక అధ్యక్షులు గారపాటి భాస్కర్ శర్మ ఉపాధ్యక్షులు బహుగానం చంద్రశేఖర్ శర్మ మీడియా కార్యదర్శి గాదె గిరిధర్ సహాయ కార్యదర్శి గంప ప్రవీణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు సురభి ప్రభాకర్ శర్మ వెంకట్రావు , నర హరి రావు సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు



# ధ్యాన సాధనయే భక్తి యోగం- బ్రహ్మర్షి పితామహ పత్రీజీ






**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** (కడ్తాల్)భక్తి అనే అంశం గురించి ధ్యానులకు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ చక్కటి జ్ఞానాన్ని అందించారు. మీరాదేవికి కృష్ణుడి మీద భక్తి అని, సంగీతప్రియులకు సంగీతం పట్ల, ఆదిశంకరాచార్యులకు ఆత్మజ్ఞానం మీద, గౌతమ బుద్ధుడికి ధ్యానం మీద, పిరమిడ్ మాస్టర్లకు ధ్యాన ప్రచారం మీద భక్తి అని తెలిపారు. భక్తి విశేషం అన్ని చోట్ల ఉందన్నారు. భక్తి అంటే సమర్పణ అని తెలియజేసారు. మనసొంత స్వరూపంతో అనుసంధానం కావడమే భక్తి అని వివరించారు. భక్తి అంటే మనగురించి మనం తెలుసుకోవడం, నేను అంటే ఏమిటీ, నా స్వస్వరూపం ఏమిటీ? దానికి ఎలా చేరుకోవాలి అని తెలుసుకోవడం అని చెప్పారు. పీఎస్ఎస్ఎం కూడా ఇదే చెబుతుందన్నారు. ధ్యాన సాధనయే భక్తి యోగమని, ధ్యాన సాధన కాకుండా భక్తి యోగం ఎక్కడా లేదని స్పష్టం చేసారు. శ్రీకృష్ణుడు కూడ భగవద్గీతలో అర్జునుడితో నీతో నీవు గడుపు, యోగివికా, ధ్యాన సాధన చేయి అని బోధించారని చెప్పారు. పిరమిడ్ మాస్టర్లందరూ భక్తాగ్రసులన్నారు. అనాపాన సతి భక్తి యోగానికి దారి అని స్పష్టం చేసారు ఎలాంటి భయంలేకుండా జీవించాలి- పరిణిత పత్రిధ్యానులు ఎలాంటి భయంలేకుండా జీవించాలన్నారు బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ. ప్రతి పిరమిడ్ మాస్టర్ నిర్భయంగా జీవిస్తారని తెలిపారు. ధ్యానం చేసే వారు నిర్భయంగా ఉంటారన్నారు. గతం నుంచి భయం పుడుతుందని చెప్పారు. మనం సన్మార్గంలో నడుస్తున్నప్పుడు విశ్వం తోడుగావుంటుందని, దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. భయంతో ఒత్తిడి పెరిగి అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు ఆధ్యాత్మికంగా ఎదిగితే భయంపోతోందని చెప్పారు. అదేవిధంగా ధ్యానసాధనతో భయాలను తొలిగిపోతాయన్నారు. ధ్యానం బాగా చేసి ఆత్మశక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రకృతికి వ్యతిరేకంగా వెళ్లకుండా, చట్టాలకు వ్యతిరేకంగా వెళ్లకుండా మంచి మార్గంలో నడిస్తే దేనికి, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు.బ్రహ్మర్షి పత్రీజీ ధ్యానాన్ని అందరికీ చేరువచేసేందుకు ఎన్నో త్యాగాలు చేసారు - పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్లహన్మంతరాజుబ్రహ్మర్షి పత్రీజీ కి కృతజ్ఞతగా ప్రతి ఒక్కరికీ ధ్యానం నేర్పించాలని ధ్యానులకు, పిరమిడ్ మాస్టర్లకు సూచించారు పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు. బ్రహ్మర్షి పత్రీజీ ఎంతో త్యాగం చేసి జీవితాంతం కృషి చేసి అందరికీ ధ్యానం అందించారని కొనియాడారు. కొత్తవారికి ధ్యానం నేర్పించి, పిరమిడ్ నిర్మాణం చేస్తున్నవారికి సహాయం చేసి, బ్రహ్మర్షి పత్రీజీకి కృతజ్ఞత తెలియజేయాలని కోరారు. ధ్యానం, సేవ రెండు ముఖ్యమైనవే అని స్పష్టం చేసారు. పత్రీజీ ధ్యాన మహాయాగం విజయవంతం చేసేందుకు హైదరాబాద్, భాగ్యనగర్ ట్రస్ట్ సభ్యులు గత కొద్ది నెలలుగా కఠోర శ్రమ చేస్తున్నారని ప్రశంసించారు. ఇంత గొప్ప కార్యక్రమానికి అన్నీ విధాలుగా చేయూత ఇవ్వాలని ధ్యానులను కోరారు. అన్నదానానికి మించిందిలేదని, అందరూ అన్నదానానికి తమ వంతు సహాయం అందించాలన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయాలైన ధ్యానజగత్, శాకాహారజగత్, పిరమిడ్ జగత్ ల కోసం ప్రతి ధ్యాని విశేష కృషి చేయాలని కోరారు.







## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** నూతనకల్ మండలం పెదనేమిల గ్రామానికి చెందిన పురం యల్లయ్య ఇటీవలే అకాలం మృత్యువు చెందారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకోని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసోజు మదనాచారి సోమవారం ఎల్లయ్య కుటుంబానికీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారికి 50కేజీల బియ్యం అందజేశారు. ఈనాటి కార్యక్రమం లో కాసోజు రామయ్య చారి ,సోమిరెడ్డి మల్లారెడ్డి ,బొలక శ్రీను ,కాసోజు ఉపేందర్ చారి,కనకం వెంకన్న,కాసోజు వెంకట్ చారి, నాగ చారి తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** కల్వకుర్తి ప్రాంతానికి చెందిన గుడిపల్లి శేఖర్ అనే వ్యక్తి గత మూడు నెలల నుంచి కనిపించడం లేదని శేఖర్ భార్య గుడిపల్లి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడిపల్లి శేఖర్ కల్వకుర్తిలోని తన అన్న గుడిపల్లి ఈదమయ్య దగ్గర ఉంటూ కూలి పని చేస్తున్నాడు. తన భార్య బ్రతుకుతెరువు కోసం హైదరాబాదులో కూలి చేస్తూ పిల్లలతోనే ఉంటున్నది. గత వారం రోజుల క్రితం ఈదమయ్య కు రాధ ఫోన్ చేయగా భర్త శేఖర్ గత మూడు నెలల నుండి ఇంటికి రావడం లేదని తెలుపగా భార్య రాధ సోమవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్‌శాంతిభద్రతలలో భాగంగా గోదావరిఖని పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ నాకాబంది

అక్రమాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్...

ప్రజా రక్షణే లక్ష్యం : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

నూతన సంవత్సర వేడుకలకు డీజే లకు అనుమతి లేదు



పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ డిసెంబర్ 29 న్యూస్ : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ బి. రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ ల ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని 5 ఇంక్లైన్, విటల్ నగర్, తిలక్ నగర్ డౌన్, తిలక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్ నగర్, సంతోష్ నగర్, ద్వారకా నగర్ ప్రాంతాలలో సీఐ-02,ఎస్ ఐ 12, సిబ్బంది-100 మంది తో ఒకేసారి నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో పెద్దపెల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ లు స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అక్రమ రవాణా,ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి, 80 ద్విచక్ర వాహనాలు, 06 ఆటో లు, 03 కార్లు లకు జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్ని డీసీపీ తెలిపారు.ఈ ప్రక్రియను నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రోజు కూడా నిర్వహించడం జరుగుతుంది అని, 10 గంటల తరువాత స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, నూతన సంవత్సర వేడుకలు వారి వారి కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోవాలని, అనవసరంగా రోడ్లపైకి వచ్చి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే లాగా ప్రవర్తించడం చేస్తే చట్టబద్దమైన కఠిన చర్యలు తప్పవని యువత తాత్కాలిక ఆనందాల కోసం తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు.



## వార్డు సభ్యులతో సర్పంచ్ సమీక్ష సమావేశం

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్, క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 29: న్యూస్‌కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ వార్డు సభ్యులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల పరిస్థితి, పారిశుధ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు.ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు.గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల సమన్వయం కీలకమని పేర్కొంటూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ పంచాయతీ సెక్రెటరీ మారుతి,ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్,వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో ముక్కోటి ఏకాదశి ఉత్సవం

ఆదివరాహస్వామి ఉత్తర ద్వార దర్శనం




పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్, క్రైమ్ మిర్రర్.డిసెంబర్ 29: న్యూస్ కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా డిసెంబర్ 30 (మంగళవారం) ఉదయం 7 గంటల 30 నిమిషాలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.పాలకడలిలో అవతరించిన శ్రీమన్నారాయణ స్వరూపమైన ఆదివరాహస్వామిని ఉత్తర ద్వార దర్శనం చేయడం వల్ల గ్రహదోషాలు, గృహదోషాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ పవిత్ర దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందం, మనశ్శాంతి లభిస్తాయని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు, సిబ్బంది కోరుతూ, భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన కోదాడ కి చెందిన పెదపంగు అభినవ్



కోదాడ డిసెంబర్ 29 ( క్రైమ్ మిర్రర్ ) : కోదాడ: ఈనెల 28 ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా జట్టు విజయం సాధించింది. ఈ విజయంలో ముఖ్య భూమిక పోషించిన కోదాడ నియోజకవర్గం, కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరబండ పాలెం కి చెందిన పెదపంగు అభినయ్ తన చాకచక్యంతో జట్టులో కీలక పాత్ర పోషించారు. రానున్న రోజుల్లో మరింత రాణిస్తానని,గ్రామానికి కోదాడ నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తెస్తానని అభినయ్ తెలిపారు. తనతోపాటు జట్టులో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు సమిష్టిగా రాణించడంతో విజయం సాధించామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రానికి దేశానికి ఆడాలన్నదే తన కల అని అభినవ్ తన అభిప్రాయాన్ని చెప్పాడు, అనేక విజయాలు సాధించి సూర్యాపేట జిల్లాకు పేరు ప్రతిష్టలు తెస్తామని ఆయన తెలిపారు. జట్టులో కీలక పాత్ర పోషించిన అభినయ్ ను గ్రామంలోని పెద్దలు, విద్యావంతులు, వారి బంధువులు అభినందించారు. సామాన్య కుటుంబంలో పుట్టి జిల్లా జట్టులో చోటు సంపాదించుకుని, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన అభినయ్ ను అభినందించినారు. సమాజంలో నేటి యువత, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కీలక తీర్మానాలు




సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 29: రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించి కీలక సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు.జనవరి 01 వ తేదీ నుండి చేపట్టనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. అవి ప్రజలకు చేరేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలని కోరారు. 2023 నుండి 2025 వరకు జిల్లాలో జరిగిన యాక్సిడెంట్ లు, క్షత గాత్రులు, చనిపోయిన వారు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో నమోదైన కేసులు తదితర వివరాలను ఆయన వెల్లడించారు. 2026 లో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, ఆర్టీసీ, శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

- గ్రేటర్ పరిధిలోని మండలల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి
- ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన టి యు డబ్ల్యు (ఐ జె యు) బృందం

**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టి యు డబ్ల్యు జే (ఐజయు) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో



కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు దృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు అండ్ సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వడం న్యాయం బద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీని ఇచ్చారు.



## హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

- క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింపజేస్తుంది
- కాంగ్రెస్ యూత్ నాయకులు నిఖిల్

**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** క్రీడలు ఆడడం వలన శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా పెంపొందింపజేస్తుందని హైదర్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నిఖిల్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యులు యువత ఐక్యత, శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు డిసెంబర్ 28న రాత్రి బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో క్రికెట్ మ్యాచ్‌లు ఆడారు. మొత్తం 15 మంది సభ్యులు 2 బృందాలుగా విభజించుకుని, ఉత్తేజకరంగా పోటీపడ్డారు. చివరికి 'స్టార్స్ టీమ్' విజయం సాధించింది. హైదర్ నగర్ డివిజన్ యువజన నాయకులు డి.నిఖిల్ మాట్లాడుతూ యువతలో రాజకీయ ఆసక్తి, సమాజ సేవా భావాన్ని పెంచడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మహేశ్, కిరణ్, రాకేష్, శివ ప్రసాద్, శామ్యూల్, అజ్జు, తరుణ్, టీంకు, మహేందర్, వినయ్, శ్రీను, సాయి టిప్పు, అభి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయ వృత్తిలో ఉండి సర్పంచ్ గా గెలుపొందడం అభినందనీయం



టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** ప్రజల సమస్యల గురించి అనునిత్యం పత్రికలలో ప్రచురించే పాత్రికేయులే రాజకీయ రంగంలో సర్పంచ్ గా గెలుపొందడం అభినందనీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన దామోదర్ రెడ్డి సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ కార్యాలయం హేమ దుర్గాభవన్లో టి పి సి సి



ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బణిడి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన దామోదర్ రెడ్డిని అభినందించి, శాలువాతో సత్కరించారు. దామోదర్ రెడ్డి ఎన్నికల ముందు వరకు హైదరాబాద్, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రాంతాల్లో రాజ్ న్యూస్ రిపోర్టర్ గా పని చేసేవారు. రాష్ట్రంలో పంచాయితీలకు ఎన్నికలు ప్రకటించడంతో ఎన్నికల్లో పాల్గొన్న దామోదర్ రెడ్డి తన స్వగ్రామం నుంచి సర్పంచ్ గా గెలుపొందారు. తనను కలిసిన దామోదర్ రెడ్డిని అభినందిస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి మేర కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రాఘవేంద్ర, విటల్ రెడ్డి, మొయినుద్దీన్, హమీద్, కొండల్ రెడ్డి, కిట్టు, రజినీకాంత్, తిరుపతయ్య, మధుమోహన్, వినయ్ ముదిరాజ్, పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం

- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** భూగర్భ డ్రైనేజీ పనులను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్ లో డ్రైనేజ్ లైన్ డామేజ్ అయి సమస్యగా ఉందని కాలనీవాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ డ్రైనేజ్ లైన్ మధ్య మధ్యలో పైపులు పగిలి సమస్య ఏర్పడిందని వెంటనే కొత్త పైపులు అమర్చి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా కాలనీలో నివాసాలు పెరిగి, డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండడంతో నిత్యం నిండిపోతుంది కాబట్టి పెద్ద డ్రైనేజీ లైన్ ను నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. డ్రైనేజ్ లైన్ కొరకు వెంటనే ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిహెచ్.భాస్కర్, ప్రదీప్ రెడ్డి, నర్సింగ్, సతీష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** పటాన్ చెరువు నియోజకవర్గం కొల్లూర్ లోని "రెడీమిక్స్ లారీ డ్రైవర్ హరి రామ్ రెడ్డి మిక్స్ లారీ ఓనర్ శంకర్, డ్రైవర్ హరి రామ్ డ్రైవర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఏమి కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ నీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ డ్రైవర్ హరి రామ్ కి గత రావాల్సిన జులై, ఆగస్టు, రెండు నెలల వేతనం మొత్తం 50000/- వేల రూపాయలు, వేతనం డ్రైవర్ రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ ని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు. రెడీమిక్స్ లారీ డ్రైవర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, రెడీమిక్స్ కంపెనీ ఓనర్ శేఖర్ వద్దకు వెళ్లి కార్మిక డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్



కి మొత్తం రెండు నెలలు వేతనం 50 వేల రూపాయలు ఇప్పించాడు. డ్రైవర్ హరి రామ్ మాట్లాడుతూ మాకు మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# 14 ఏళ్ల తర్వాత 'భరత్ నగర్ హత్య కేసు'లో తీర్పు: కిరాతక హంతకుడికి మరణశిక్ష..!

**బాలానగర్, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్‌లో 2011లో జరిగిన సంచలనాత్మక హత్య కేసులో నిందితుడికి కోర్టు మరణశిక్ష విధించింది. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం.. కత్తితో అత్యంత కిరాతకంగా మహిళను పొడిచి చంపిన కేసులో ఈ చారిత్రక తీర్పు వెలువడింది. సనత్ నగర్ భరత్ నగర్‌లో జరిగిన ఈ దారుణ హత్య కేసులో నిందితుడైన కరణ్ సింగ్ అలియాస్ కమ్మ సింగ్‌ను దోషిగా తేలుస్తూ, ×××వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జ్ (ఏడిజె) మండా వెంకటేశ్వరరావు సోమవారం తుది తీర్పునిచ్చారు. నిందితుడికి మరణశిక్ష విధిస్తూ కోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది.కేసు వివరాలు:ఈ ఘటనలో నిందితుడు కరణ్ సింగ్ ఒక మహిళను హత్య చేసినట్లు విచారణలో తేలింది. అయితే, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరణ్ సింగ్ తమ సమీప బంధువైన అతని సవతి తల్లి కూతురైన మాయ కౌర్ తో వివాహేతర సంబంధం ఏర్పడింది. వారిద్దరి అక్రమ సంబంధం హత్యకు దారి తీసిందన్నారు. అప్పటి సనత్ నగర్ పీసీ కప్పరి రాము ఫిర్యాదు మేరకు అప్పటి సనత్ నగర్ ఇన్స్పెక్టర్ జి. బస్వా రెడ్డి హత్య కేసు నమోదు చేయగా, ఇన్స్పెక్టర్ సాయిని శ్రీనివాస్ రావు దర్యాప్తు నిర్వహించి నిందితుడిపై పటిష్టమైన ఆధారాలతో చార్జిషీటు దాఖలు చేశారు. పద్నాలుగు ఏళ్ల క్రితం జరిగిన



ఈ కేసులో నిందితుడికి మరణశిక్ష పడటంతో బాధితురాలి కుటుంబానికి ఎట్టకేలకు న్యాయం దక్కినట్లైంది. సీపీ అభినందనలు: "పోలీసుల ఎ ట్ట ద ల క ం నిదర్శనం"కోర్టు తీర్పుపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ (సీపీ) అవినాష్ మొహంతి స్పందించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారుల బృందాన్ని, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను సీపీ అభినందించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ పి. నరేష్ రెడ్డి, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు, సిడిఓ ఎన్. శేఖర్, విచారణ అధికారులను సీపీ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు. కేసు విచారణ, దర్యాప్తులో పోలీసులు చూపిన అంకితభావం, పట్టుదలకు ఈ విజయం నిదర్శనం. ప్రజలకు న్యాయం అందించడంలో పోలీసు వ్యవస్థ నిబద్ధతను ఇది చాటిచెబుతోంది" అని సీపీ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వచ్చాక ఏ ఒక్క మంచి జరగలే

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏందో చూపించారని,ఈ ఎన్నికల స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.సోమవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో సర్పంచులు, ఉప సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యమానికి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.త్వరలో రాబోయే జడ్పీటీసీలు, ఎంపీటీసీలను గెలుచుకునే విధంగా ప్రణాళిక వేసుకొని అభ్యర్థుల గెలిపించుకొనే దిశగా ఆలోచనలు మొదలు పెట్టాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు పార్టీ ప్రతిష్టకు సంబంధించిన అంశమని ఐకమత్యంగా ముందుకు పోదామని, ఎప్పుడు ఎన్నికలు పెట్టిన సిద్ధంగా ఉండి బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ ఒక్క మార్పు జరగలేదని విమర్శించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య అభివృద్ధి కోసం పార్టీ మారానని అంటున్నారుగా మరి ఆ అభివృద్ధి రెండేళ్లుగా నియోజకవర్గం ఎక్కడ కనబడడం లేదని ఎదేవా చేశారు.కనీసం సొంత మండలం నవాబుపేటలో రోడ్లను అభివృద్ధి చేసుకోలేక పోయారని విమర్శలు చేశారు.అలాగే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తే.. ప్రజలు గుణపాఠం చెబుతారని భయపడి నామినేటెడ్ పద్ధతిలో వర్గాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసింది అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టపడి పని చేసి ప్రజల మన్ననలను పొందాలని తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్నా.. అత్యధిక సర్పంచ్ స్థానాలుజిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ నాయకులు వీరోచిత పోరాటం చేసి 50శాతం సర్పంచ్ స్థానాల ను కైవసం చేసుకున్నామని,పార్టీ నాయకులు వీరోచిత పోరాటం వల్లనే ఇదిసాధ్యమైదని జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ చాలా గ్రామాల్లో బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చిందన్నారు. మున్ముందు వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఒక్కతాటిపై ఉండి అత్యధిక స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.అనంతరం మాదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ చేరారు.ఈ కార్యక్ర మంలో మండల గౌరవ అధ్యక్షులు,ముఖ్య సలహాదారు మందుల విజయ్ కుమార్,గౌస్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ శాంత కుమార్, పురు షోత్తం చారి, ఉప అధ్యక్షులు దాస్ గౌడ్,ప్రచార కార్య దర్శి నరేందర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, సోషల్ మీడియా శేఖర్, బీఆర్ఎస్ సర్పంచులు, శేఖర్, పాల్గొన్నారు.






# కెపిహెచ్బి భువన విజయం గ్రౌండ్ లో స్పోర్ట్స్ కార్నివల్

**విజేతలకు జనవరి 25న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బహుమతి ప్రధానం**

**కూకట్ పల్లి, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ పరిధిలో గల భువన విజయం గ్రౌండ్లో స్పోర్ట్స్ కార్నివల్ ఉత్సవాలను భువన విజయం సేవా సమితి అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాక్స్ క్రికెట్, బాడ్మింటన్, టెన్నిస్, కిడ్స్ సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ 100ఫీట్, 200ఫీట్, పరుగు పందేలు, లెమన్&స్పూన్, మ్యూజికల్ చైర్, బీమ్ బ్యాగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కాలనీ మహిళలు, పిల్లలు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచిన విజేత లకు జనవరి 25 న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా బహుమతి ప్రధానం జరుగును. ఈ స్పోర్ట్స్ కార్నివాల్ ను వ్యాపార ప్రముఖులు వెంకటరావు, సత్యనారాయణ (పండు) సహాయ సహకారాలతో భువన విజయం సేవా సమితి ప్రెసిడెంట్ గురువు తిరుపతి రావు, సభ్యులు పి. వి రావు, నాగప్రసాద్ , రమణారెడ్డి, అమరప్రభు, వెంకట్, సుభాష్ వేణు, మురళి, కళ్యాణి, అరుణ శ్రీ లక్ష్మి తదితరులు ఘనంగా నిర్వహించారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన గట్టు రాములమ్మ మరణించడం జరిగింది.చాలా నిరుపేద కుటుంబం, సమాచారం తెలిసిన వెంటనే వారి దశదినకర్మకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులకు 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నది.33 /11 కే వి టేకులసోమవారం సబ్ స్టేషన్ పరిధిలోని టేకులసోమవారం పైల్వాన్ పురం ఏదుళ్ళగూడెం మరియు పొద్దుటూరు గ్రామాలకు రేపు 30.12.2025 ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని టేకుల సోమవారం సబ్స్టేషన్లో 5 ఎం వి ఏ పి టి ఆర్ ఓవర్ లోడ్ వలన దాని ప్లేస్ లో 8 ఎం వి ఏ పి టి ఆర్ ట్రాన్స్ఫార్మర్ పెట్టడం జరుగుతుందని ఏ డి ఈ ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా గ్రామాల ప్రజలందరూ సహకరించవలసిందిగా కోరారు.

# కేసీఆర్ కాళేశ్వరంలో పోస్తే.. నువ్వు మూసీలో పోస్తున్నావు..

- లక్షల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగంలో దొందూ దొందే..
- ఇద్దరు కలిసి ఉద్యమకారులను విస్మరించారు..
- కళ్లు తెరవకపోతే రానున్న రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదు..
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య

**హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 28 :** లక్షల కోట్ల ప్రజా ధనాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరంలో పోస్తే.. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీలో పోస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు. హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం టీయూజేఏసీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల గౌరవం, తెలంగాణ ఆత్మ గౌరవం పేరుతో ఏర్పాటు చేసిన సభలో బత్తుల సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో ఎన్నో ఏళ్లపాటు పోరాడి సాధించుకున్న తెలంగాణాను పదేళ్లపాటు పాలించిన ఉద్యమ నేత అయినటువంటి కేసీఆర్ అప్పుల కుప్పగా చేశాడని ఆరోపించారు. ఎవరిమీదనైతే పోరాటం చేశామో వారికే అనేక కాంట్రాక్టులు ఇచ్చి తెలంగాణ ధనాన్ని దోచిపెట్టారని, తెలంగాణ కోసం పాటుపడిన ఉద్యమకారులు, అమరవీరుల తల్లిదండ్రులను నిలువున మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఉసురు తగిలి నేడు ఫామ్ హౌస్ కే పరిమితమయ్యాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీన అని, వారి హామీలను నమ్మి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే... కేసీఆర్ ఏ బాటలో నడిచాడో అదే బాటలో ప్రయాణం చేస్తున్నాడని విమర్శించారు. అందాల పోటీల పేరుతో లక్షల కోట్లు, ఫుట్ బాల్ క్రీడాకారులను హైదరాబాద్ రప్పించి, వేల కోట్లు, మూసీ సుందరీకరణ పేరుతో లక్షల కోట్లు, ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములను అమ్మి వాటిని ఆంధ్రా కాంట్రాక్టర్లకే ముట్ట జెప్పుతున్నారని ఆరోపించారు. తన చుట్టూ రెడ్డి సామాజిక వర్గాన్నే పెట్టుకుని, అధికారుల దగ్గర నుంచి మొదలు పెడితే మంత్రుల వరకు రెడ్డి సామజిక వర్గమే కనిపిస్తుందని అన్నారు. నాడు కేసిఆర్ కుటుంబ పాలన నిర్వహిస్తున్నాడని చెప్పిన రేవంత్ రెడ్డి నేడు చేసేది అదేనని ఎద్దేవ చేశారు. ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయలేని రేవంత్



రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రేవంత్ రెడ్డి స్థానం ఎక్కడ ఉందో చెప్పాలని ప్రశ్నించారు. కేసీఆర్ మనుమడు శ్రీరాముని తరంబ్రాలు తీసుకొస్తేనే ఓర్వలేక విమర్శించిన రేవంత్ రెడ్డి తన మనుమడి కోసం ఏకంగా లక్షల కోట్లు పెట్టి ఫుట్ బాల్ క్రీడాకారులను తెచ్చి ఆటలు ఆడించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తెలంగాణ సమాజం మొత్తం దేగ కన్నుతో చూస్తోందని, ఎప్పటికైనా రేవంత్ రెడ్డికి తగిన గుణపాటం తప్పదని ఈ సందర్భంగా బత్తుల సోమయ్య హెచ్చరించారు. రెండేళ్లపాటు కాలయాపన చేసింది చాలని, ఇప్పటికైనా ఉద్యమకారులకు, అమరవీరుల తల్లిదండ్రులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముందుకు రావాలని కోరారు. లేకుంటే నాడు తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన తమకు నేడు ప్రభుత్వాన్ని గద్దె దించడం పెద్ద పనేం కాదని హెచ్చరించారు. ఆంధ్రా పెత్తందారులకు ఫ్యూచర్ సిటీ పేరుతో తెలంగాణలోని ఐదు కోట్ల మందిని మోసం చేసే కుట్ర జరుగుతుందని, ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా డాక్టర్ చెరుకు సుధాకర్, టీయూజేఏసీ చైర్మన్ బోగే పద్మ, టీయూజేఏసీ కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, టీయూజేఏసీ జనరల్ సెక్రెటరీ బాబన్న, కళాకారుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దోలక్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్బందులు కలిగిస్తున్న వారిని తరలించండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్ నగర్ హుడా కాలనీలో కొంతమంది వ్యక్తులు కిరాయిలకు ఉంటూ స్థానిక కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారంటూ హుడా కాలనీవాసులు మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. లెనిన్ నగర్ లోని హుడా కాలనీలో ఒక్కో రూమ్ లో సుమారు 15 నుండి 30 మంది చొప్పున ఐదు ఇండ్లలో నివాసం ఉంటూ అర్ధరాత్రి వేళ కాలనీలో తిరుగుతూ నిత్యం కాలనీవాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వీరి వలన మా కాలనీలలో మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, వీరు వెస్ట్ బెంగాల్ నుండి వచ్చామని చెప్తున్నారు కానీ వీరు రోహింగాలు అని మాకు అనుమానం ఉందని వీరిని వెంటనే ఇక్కడి నుండి తరలించాలని కాలనివాసులు కోరుతున్నారు.

## ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం భూపేష్ గుప్తా నగర్ కు చెందిన అన్నపూర్ణ 26, గౌతమ్ 8, మహేంద్ర 6, మాధవి 4 ఈనెల 8న సాయంత్రం నుండి కనబడుటలేదని భర్త బాలరాజు పేరుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు, ఆచూకీ తెలిసినవారు మీర్పేట్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలంటూ ఒక ప్రకటనలో తెలిపారు.

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఎస్సీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తాంతెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 29 (క్రైమ్ మిర్రర్) :** రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎంఎస్యుఐ నాయకులు గొల్ల జాన్. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20% ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకే ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని అన్నారు. రాబోయే జి ఎచ్ ఎం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు.



## భద్రాచలం పద్మశాలి నిత్య అన్నదాన సత్రమునకు విరాళం అందజేత....



**దేవరకొండ టౌన్ డిసెంబర్ 29 క్రైమ్ మిర్రర్ :** ప్రతినిధి...భద్రాచలం పద్మశాలి నిత్య అన్నదాన సత్రం శాశ్వత అన్నదాతగా సోమవారం రోజు రావిరాల జగదీశ్వర్ ధర్మపత్ని రోజా ( 25116/- ) ఇరవై అయిదు వేల నూట పదహారు రూపాయలు విరాళం అందించారని దేవరకొండ భక్త మార్కండేయ స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు సిరిపోతూ శ్రీరాములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచల పద్మశాలి అన్నదాన సత్రమునకు విరాళం అందించిన దేవరకొండ పట్టణానికి చెందిన వేణుగోపాల్ టెక్స్ టైల్స్ అధినేత రావిరాల జగదీశ్వర్ రోజా దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి అనుగ్రహం కలగాలని మనసారా కోరుకుంటూ భద్రాచల సత్రం కమిటీ నుండి వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు..